క్లుప్తంగా

లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి



మాట్లాడుతున్న ఎస్ఎస్ శ్యాంకుమార్

డిచ్‌పల్లి: లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ఎస్ఎస్ శ్యాంకుమార్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ శివారులోని ఈవీఎం గార్డెన్స్‌లో ఆదివారం ఏడు లయన్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఫోర్ట్ సిటీ, ఇందూర్, నందిపేట్, సహారా, తెలంగాణ, సెంట్రల్‌ల నూతన కార్యవర్గాల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా మొదటి ఉప గవర్నర్ విజయలక్ష్మి, రెండవ ఉప గవర్నర్ నర్సింహరాజు, జి శ్రీనివాస్, ఈ వీరేశం, డి పెంటయ్య, ఎల్ శ్రీనివాస్ రెడ్డి, పి లక్ష్మీనారాయణ, కరిపె రవీందర్, వేములపాటి రవీంద్ర, ఉదయ సూర్యభగవాన్, నాగేశ్వరరావు, అవస్ కుమార్, నర్సింహరావు, భూమన్న, డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పద్మానగర్ వివేకానంద విద్యాలయానికి చెందిన 1997–98 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం డీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన విహాన్ సొసైటీ సేవా సంస్థను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులంతా సమావేశమై ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు



నిజామాబాద్ నాగారం: జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారం జిల్లాకు వచ్చిన సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పులిజైపాల్, జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగాక కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తుక్కడి నారాయణ, నీలగిరి రాజు, చందు, సుశీల్, నల్ల బాలరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలను ఇప్పించండి



నిజామాబాద్ అర్బన్: సహారా ఇండియా కంపెనీ నుంచి రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరుతూ సదరు ఏజెంట్లు ఆదివారం కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతుందని అన్నారు. ఆర్మూర్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన ఖాతాదారులు, ఏజెంట్లు నగదు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సమస్యను జిల్లాకు వచ్చిన కేంద్రమంత్రిని కలిసి విన్నవించేందుకు రాగా పోలీసులు అనుమతించలేదన్నారు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి సర్వే



మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కాంగ్రెస్ నాయకులు సర్వే చేస్తున్నారు. ఆదివారం మోర్తాడ్ మండలంలోని వడ్యాట్‌లో ఇంటింటికి తిరుగుతూ పథకాలు అందుతున్నాయా లేదా అనే వివరాలు సేకరించారు. సంక్షేమ పథకాలు అందకపోతే అందుకుగల కారణాలను విశ్లేషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందంగౌడ్, పెండెం శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సింగిల్ విండో గోదాం ప్రారంభం

రుద్రూర్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో నిర్మించిన సింగిల్ విండో గోదాంను సోమవారం ప్రారంభిస్తున్నట్లు విండో అధ్యక్ష, కార్యదర్శులు బి.సంజీవరెడ్డి, లక్ష్మణ్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సలహదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. రైతులు సొసైటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

తారురోడ్లు వేయరా?

- కొటాల్‌పల్లి, రాంసాగర్ తండాల రూట్లలో నిలిచిన రోడ్డు పనులు
- కంకర రోడ్డుపై ప్రయాణంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి: అటవీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం లేదు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి పరిధిలోని రాంసాగర్ తండా, ధర్పల్లి మండలం కొటాల్‌పల్లి గ్రామాలకు వెళ్లే మార్గాల్లో కంకర వేసి తారు వేయక వదిలేయడంతో ఆ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఐదేళ్లకు పైగా..

కొటాల్‌పల్లి, రాంసాగర్ తండాలకు వెళ్లాలంటే దట్టమైన అటవీ ప్రాంతాలను దాటాల్సి ఉంటుంది. ఇక్కడ రోడ్డు వేయాలంటే అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి. రోడ్డు వేసేందుకు పనులు చేపట్టగానే అటవీ శాఖ అడ్డు చెప్పడంతో పట్టా భూముల వరకు తారు రోడ్డు వేసి అటవీ శాఖ పరిధిలోని రోడ్డును అలాగే వదిలేశారు. దీంతో ఐదేళ్లుగా ఆ గ్రామాల వాసులు కంకరపైనే ప్రయాణాలు సాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం మాజీ జెడ్పీటీసీ సుమనరెడ్డి రూ. నాలుగు లక్షల నిధులు మంజూరు చేయడంతో రాంసాగర్ తండాకు మొరం రోడ్డు వేశారు. కానీ అది వర్షాలకు పాడైంది.

నిధులు ఉన్నా అనుమతులు రాక..

రాంసాగర్ తండా, కొటాల్‌పల్లి గ్రామాలకు రోడ్లు వేసేందుకు నిధులు ఉన్నా అటవీ శాఖ అనుమతులు లేక పనులు ముందుకు సాగడం లేదు. రాంసాగర్ తండా రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు రూ. 1.30 కోట్ల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయింది. పంచాయతీ రాజ్ పరిధిలో ఉన్న ఈ రోడ్లకు అటవీ శాఖ నుంచి అనుమతులు పొందేందుకు ప్రతిపాదనలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా అటవీ శాఖ అనుమతులు ఇస్తే ఆ రోడ్ల వెంబడి రాకపోకలు పెరిగి అడవుల వృద్ధికి, అటవీ జంతువుల సంతతి పెరుగుదలకు తీవ్ర ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని అటవీ శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.



కంకర తేలి గుంతలమయంగా మారిన కొటాల్‌పల్లి రోడ్డు



తారురోడ్డు లేక కంకరతో ఉన్న రాంసాగర్ తండా రోడ్డు

రోడ్డు పనులు పూర్తి చేయాలి



అటవీ ప్రాంతంలో ఉన్న మారుమూల తండాలకు, గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలు సమయానికి అందుబాటులో ఉండక ప్రజలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి. – దేవిదాసు, రాంసాగర్ తండా

ట్రాఫిక్ మళ్లింపుతో ఇబ్బందులు



కంఠేశ్వర్ బైపాస్‌లో ఏర్పాటు చేసిన బారికేడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనాదారులు

కేంద్ర మంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లించగా మరికొన్ని చోట్ల పోలీసులు వాహనాలను అనుమతించలేదు. దీంతో వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రంలోకి అమిత్‌షా రాగానే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సుమారు మూడు గంటలపాటు ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తంటాలు పడ్డారు.



పాలిటెక్నిక్ కాలేజీ వాటర్ ట్యాంక్ వద్ద బారికేడ్లు



పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద పోలీసుల బందోబస్తు

అనాథలకు దుప్పట్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: మాజీ మంత్రి డీఎస్ వర్ధంతి సందర్భంగా ఆదివారం డీఎస్ అభిమానులు రైల్వే స్టేషన్, నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న అనాథలు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత్రిక రమేశ్, శ్రీహరి శర్మ, బంజ రమేశ్, రవీందర్ లాల్, అజార్ మొయినుద్దీన్, నాంచారి యతిన్, కృష్ణ, ఖయ్యూం పాల్గొన్నారు.

జిల్లా జైలులో సీడ్ బాల్స్ పంపిణీ



నిజామాబాద్ లీగల్: జిల్లా జైలులో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో నిజామాబాద్ సెంట్రల్ జైలులో ఖైదీలు తయారు చేసినట్లు తెలిపారు. వీటిని జైలు సందర్శనకు వచ్చిన వారికి, జైలు సిబ్బందికి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జైలర్లు సాయి సురేశ్ బాబు, ఉపేందర్ రావు, డిప్యూటీ జైలర్ మన్మథరావు, అడిషనల్ డిప్యూటీ జైలర్లు అశోక్ కుమార్ నారాయణ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వంతెనకు పగుళ్లు



సిరికొండ: మండలంలోని గోప్య తండా సమీపంలో మొండి వాగుపై నిర్మించిన వంతెనకు పగుళ్లు వచ్చాయి. వంతెన నిర్మించి రెండేళ్లు కానప్పటికీ అప్పుడే పగుళ్లు ఏర్పడ్డాయి. కొన్నేళ్లపాటు మన్నికగా ఉండాల్సిన వంతెన అప్పుడే బీటలు వారడంతో తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోప్య తండా నుంచి ఈ వంతెన మీదుగా వెనుక తండా, గంట తండా, బుగ్గ తండా వాసులు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన పనులు నాణ్యతాలోపంతో చేపట్టడం వల్లనే బీటలు వారాయని తండావాసులు వాపోతున్నారు. బీటలు వారిన వంతెనకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

తల్లిదండ్రుల విగ్రహాలకు పూజలు



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన జక్క పోశెట్టి, జక్క రాజేశ్వర్, జక్క గంగాధర్‌లు తమ తల్లిదండ్రులైన జక్క గంగారాం, జక్క లసుంబాయిల విగ్రహాలను పంట భూ ముల వద్ద ఆరేళ్ల క్రి తం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల వర్ధంతిని నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆదివారం కుమారులు, కూతుళ్లు తల్లిదండ్రుల విగ్రహాలకు పూజలు చేశారు.

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు



నవీపేట పీఎస్‌లో టీయూసీఐ, పీడీఎస్‌యూ నాయకులు



జక్రాన్‌పల్లిలో సీపీఐ ఎంఎల్ నాయకులు



మోపాల్ పీఎస్‌లో సాయాగౌడ్, వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ అర్బన్/ డిచ్‌పల్లి/ మోపాల్/ జక్రాన్‌పల్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నిజామాబాద్ పర్యటన సందర్భంగా సీపీఐ(ఎంఎల్) నాయకులను పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, డిచ్‌పల్లి మండల కార్యదర్శి జేపీ గంగాధర్ వేర్వేరుగా విమర్శించారు. ఆదివారం ఉదయం ఎర్రజెండా పార్టీ నాయకులను వారి ఇళ్ల వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. జిల్లా రైతులు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు పోరాటాలు చేయడం వల్లనే ఇందూరు కు పసుపుబోర్డు వచ్చిందన్నారు. టీయూసీఐ, పీడీఎస్‌యూ, సీపీఐ ఎంఎల్ ప్రజాప్రంథా నాయకులను నిజామాబాద్ అర్బన్, రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి, మోపాల్‌లో పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

అమిత్ షా సభకు తరలిన నాయకులు



మంత్రి అమిత్ షా సభకు తరలుతున్న జక్రాన్‌పల్లి నాయకులు



సిరికొండ బీజేపీ శ్రేణులు



ధర్పల్లి నాయకులు, కార్యకర్తలు

జక్రాన్‌పల్లి/ సిరికొండ/ ధర్పల్లి: జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. కేంద్రం మంత్రి అమిత్ షా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్‌గ్రౌండ్‌లో కిసాన్ సమ్మేళన సభ నిర్వహించారు. సమావేశానికి రూరల్ నియోజకవర్గమైన డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, మోపాల్, ఇందల్వాయి, నిజామాబాద్ రూరల్ మండలాల నుంచి బీజేపీ నాయకులు పలు వాహనాల్లో సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన నాయకులు



మంత్రి సీతక్కకు స్వాగతం పలుకుతున్న డిచ్‌పల్లి నాయకులు



ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద..

డిచ్‌పల్లి/ ఇందల్వాయి: నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఆదివారం ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద డిచ్‌పల్లి, ఇందల్వాయి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తోకలిసి డిచ్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యాంసన్ తదితరులు స్వాగతం పలికి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రానికి వచ్చిన ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కాంగ్రెస్ పార్టీ నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్‌జాదవ్, పార్టీ నాయకులు, జానపద కళాకారులు, కవులు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. దాశరథి శతజయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరపాలని దాశరథి కమిటీ సభ్యులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమ, విద్యార్థి నాయకులు, ప్రజా కళాకారులు, గాయకులు ఉన్నారు.



ఇన్‌చార్జి మంత్రితో కాంగ్రెస్ నాయకులు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- వెల్‌నెస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, పక్కన నేతలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ అర్వింద్

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఖలీల్‌వాడీలో ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఎదుట వెల్‌నెస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఆదివారం ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా అత్యాధునిక వైద్యసేవలతో వెల్‌నెస్ ఆస్పత్రి వారు ఏడో బ్రాంచ్‌ను మన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆస్పత్రిలో అందించే సేవలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో క్యాథ్ లాబ్, ఐవీయూఎస్ టెక్నాలజీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో, న్యూరో, క్రిటికల్ కేర్, పల్మనాలజీ ఇలా 30 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. సీనియర్ సిటిజన్‌కు, మెంబర్‌షిప్ కార్డు ఉన్నవారికి ప్రత్యేక రాయితీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డిరాజారెడ్డి, నుడాచైర్మన్ కేశవేణు, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, వెల్‌నెస్ నిర్వాహకులు సుమన్‌గౌడ్, వివేకానంద రెడ్డి, అసద్‌ఖాన్, బోదు అశోక్‌కుమార్, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని సందర్శించిన ఎంపీ

నగరంలోని ఖలీల్‌వాడీలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ ఆస్పత్రిని ఎంపీ అర్వింద్ ఆదివారం సాయంత్రం సందర్శించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆస్పత్రిలో అందించే వైద్య సేవలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. నాయకులు,వైద్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో)	1,10,500
22 క్యారెట్స్	90,835		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	70	100	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	30	60	గోబిపువ్వు	20	40
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
మార్గన్(తెలుగు)-5.25, 10.50
స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
మార్గన్(తెలుగు)-4.35
ఎఫ్ వన్ (ఇంగ్లీష్)-7.25, 10.40
స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
మా (హిందీ)-1.35, 7.55

విజయ్ కుబేర దేవి కన్నప్ప
నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్

ఏఐబీఎస్ఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



వేదికపై అభివాదం చేస్తున్న నూతన కార్యవర్గం, రాష్ట్ర, జాతీయ నాయకులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

మోపాల్: ఆలిండియా బంజారా సేవా సంఘం(ఏఐబీఎస్ఎస్) జిల్లా కార్యవర్గ ఎన్నికలు నగరశివారులోని బోర్గాం(పి) కిసాన్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఏఐబీఎస్ఎస్ జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షుడు కెతావత్ యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా సంఘం జాతీయ మాజీ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్, అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్, జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రనాయక్ హాజరై ఎన్నికలను పర్యవేక్షించారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మూడ్ బాబురావు నాయక్, ప్రధానకార్యదర్శిగా కుర్ర గంగాధర్ నాయక్, కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్, చందర్ నాయక్, కెతావత్ ప్రకాశ్, మాలావత్ చందర్ నాయక్, మూడ్ తారాచంద్ నాయక్, మాలావత్ రాములు, కార్యదర్శులుగా బదావత్ బలరాం నాయక్, జరుపుల బీమ్లా నాయక్, జాదవ్ గణేశ్ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా మాలవత్ రమేష్ నాయక్, ధరంసోద్ మోహన్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బానోత్ జీవన్, కెతావత్ సురేశ్ నాయక్, గౌరవాధ్యక్షుడిగా చంద్ర నాయక్, తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర, జాతీయ నాయకులు శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా కేంద్రానికి వచ్చిన మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘం నాయకులు, సభ్యులు ఉన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నిజామాబాద్ రూరల్: ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.